# మా మావగారి శోషలిజం

మా అత్తగారు ఊళ్లోలేనపుడు ఇంట్లో సోషలిజాన్ని ప్రవేశ పెట్టారు మా మావగారు. మరి పెద్దదిక్కు లేనపుడు ఇంట్లో అంతా శోషలిజమే కదా! నిండుసభలో దుశ్శాసనుడు ద్రౌపది వలువలను దూల్చినట్లు బిడియల్సులోనుంచి బిడియాలు లాగుతూంటారు మా వాళ్ళు. దొడ్లో మొక్కలు నాటినట్లు విప్లవబీజాలు నాటుతుంటారు మా ఇంట్లో.

అంచేత మా ఇల్లు ఒక డెవిల్సు వర్క్-షాప్ (అనగా రాక్షసుల కొంప) అంచేత అక్టోబరు విప్లవం మా ఇంట్లో జనవర్లో వచ్చేసింది.

మానాన్న వట్టి కంఠశోషలిస్టే కాని మా మామయ్యగారు గొప్ప ఐడియా పురుషులు. మా ఇల్లు ఎప్పుడూ స్వర్గసీమ కాదని. మా ఇంట్లో ఎప్పుడూ పావురాలు ఎగురలేదని - "ఇటనిటా లేశఋండు గజైకదలించి యాడు రంగ స్థలంబు" అని చెప్పాలని కామ నా ఉద్దేశం.

క్షణంలో సగం వరకూ.

అంతా దేవతలే —

ఎటుచూసినా వెన్నెలే. ఎవరి మొహంలో నైనా చిరునవ్వులే -

మా ఇల్లు నందనవనమే.

మా కది బృందావనమే!

మా అత్తయ్య ఊళ్లో లేని నెల్లాళ్ళలో మా మామగారి సోషలిజానికి మా ఇల్లు నిరుపయోగ ప్రయోగశాల అయిపోయింది.

"కామన్ కిచెన్ "- "యూనిఫామ్"

"ఇండస్ట్రీస్ - పరిశ్రమలు నెలకొల్పడం."

"పిల్లలకు స్పోర్ట్స్." "గురుకులం స్థాపన."

"లేడీస్ క్లబ్" ఈ కార్యక్రమాలన్నీ చక చక శరవేగంతో జరిగిపోయాయి.

ఆస్టోరీ చెప్పెద నవధరింపుడు. సూతుడు శౌనకాది మహామునులకు చెప్పినట్లు దేవా, వైశంపాయనుడు జనమేజయుని కిట్లనియే—ఎట్లనియే?

## "కామన్కిచెన్"

కామన్కిచెన్ కామన్కిచెన్ అంటూ మా చుట్టాలిళ్ళలో పొయ్యిలెత్తించేశారు. ఆడవాళ్ల వంటింట్లో పొయ్యిముందు మగ్గిపోకూడదు. ఇన్ని రకాల రుచులూ, అభిరుచులూ. పనికిరావు. ఏదిచేస్తే అది తినాలి. ఉన్నదే అందరూ సమానంగా పంచుకు తినాలి అంటూ మాకు కావల్సినవాళ్లు. మాకు తెల్సినవాళ్ళు అందర్నీ ప్రోగుచేసి మాఇంట్లో కామన్కిచెన్ తెరిచేశారు. కొందరు ఎక్కువ తింటారు. కొందరు తక్కువ తింటారు. తిండిలో సమానం అంటే ఎలాగ? చిన్న సంసారాలుంటాయి. పెద్ద సంసారాలుంటాయి. ఈ కామన్కిచెన్ పనిచేసిన వెల్లాళ్లా మాఇల్లు డెవిల్స్ వర్క్ షాపయికూర్చుంది. అప్పుడు ఎదటబడి ఈసోషలిజం మానండనిచెప్తే ఆయన వింటారా? గుడ్లురిమి చూసేవారు. కొందరాడవాళ్ళు పప్పుదిమ్మకల్లా తిని కూర్చునేవారు. మా వంతేమో చాకిరీ. నడుం పడిపోయిందంటే నమ్మండి. మంచినీళ్ళుపోసి గ్లాసులు పెట్టి విస్తళ్ళేసి విస్తళ్ళెత్తడానికి మగపిల్లల్ని వాలంటీర్లుగావేసి కొంచెం ఉప్మా ఎక్కువ పెట్టమనేవారు. ఉప్మా తినడానికైతే ముందుండేవారు కాని విస్తళ్లెత్తడానికి వచ్చేవారు కాదు.

ఆయన సోషలిజానికి ఆడవాళ్లు, పిల్లలేకాదు మగవాళ్ళుకూడా హడలి పుంజాలు తెంచుకుని పారిపోయేస్థితి వచ్చిందంటే నమ్మండి గ్లాసులు, కంచాలు అంటగిన్నెలు ఆడవాళ్ళు ఎందుకు తోమాలి? అందరూ తోమాలని ఒక రూలుపెట్టారు. ఆయన పోరు పడలేక ఒకటి రెండుసార్లు తోమినా "అంట్లు" అనే మాటవినబడే సరికి మగాళ్ళకు పైప్రాణాలు పైకి లేచిపోయేవి.

ఏలూర్లో మేమంతా ఒక పెద్ద మండువాలోగిలిలో అద్దె కుటుండేవాళ్ళం. ఆ విధంగా కామన్కిచెన్ రన్‌చేసి మా ఇంటిని నిజంగా ఒక డెవిల్స్ వర్క్‌షాప్‌లా చేసిపెట్టేశారు. పొయ్యిలు ఎత్తివేసిన వాళ్ళేమో టాగుపడ్డారు.

గాడిపొయ్యిలు తవ్వకుని మేమేమో పూర్తిగా డెబ్బతినేశాం. కాని ఆయన ఎంతో చిత్తశుద్ధితో ఆమాటలు చెబుతూంటె మాకు స్వర్లోక కవాటాలు తెర్చుకున్నట్లుండేవి. కామన్కిచెన్ రన్‌చేసిన సెల్లాళ్ళకి ఎక్కడచూసిన టాకీలే! ఏకొట్లో చూసినా మన కాతాలే.... అప్పులాళ్ళకేమో మా ఇంట్లో సోషలిజం సంగతి తెలీక సానుభూతి లేకుండా వచ్చి గోల చేసి పోతుండేవారు. ఆయన ఇంట్లోవుంటే మెత్త మెత్తగా నంగిరి పింగరిగా మాట్లాడిపోయేవారు. ఆయనే వాళ్ళను భస్మంచేసే దృక్కులతో కాక చల్లగా, తియ్యగాను మధురంగా మాట్లాడి లాలించి పంపేసేవారు.

"యూనిఫామ్స్"

మా మావగారికి డిసిప్లిన్ అంటే ఎంత ఇష్టమో యూనిఫారా అంటే మరీ ఇష్టం: డిసిప్లిన్ లేకుండా శోషలిజం లేదనేవారు.

పెద్ద చిన్నా అందరికీ మలేసియా గుడతాన్లకు తాన్లు తెప్పించి రెండుమూడు జతలు నిక్కర్లు, షర్టులు వాటికి మేకచెవులు, జేబులమీద మూతలూ, గుండీలు అన్నీ కుట్టించి నానీహంగానూ చేసేవారు, ఈ యూనిఫారాలేసుకుని అంతా డిసిప్లిన్ సోల్జర్‌వలె వుండాలనేవారు. పొద్దున్నే డ్రిల్లుకి వెళ్ళాలనేవారు. ఇంటికి దగ్గర్లో గ్రవుండులో పొద్దుటి పూట డ్రిల్లు పెట్టేసరికి, ఆడి ఆడి వచ్చేవారేమో మెస్సులో ఎగబడి గిన్నెలు కూడా నాకేసేవారు అకలికి తట్టుకోలేక -చెయ్యలేక మేం చచ్చే

వాళ్ళం అనుకోండి. కర్రలు.జోళ్ళు. విజిల్సు యింటినిండా డిసిప్లిన్‌కి పనికి వచ్చే సామాను ఎక్కువయిపోయింది. అప్పుడు మా మామయ్యగారు మధ్యందిన మార్తాండునివలె తేరి పార చూడ శక్యంకాకుండా వుండేవారు.

డ్రిల్లు ఆడవాళ్ళకు లేకపోయినా యూనిఫాం వేసుకోవాలని ఆడ వాళ్ళకు బ్లూ కలరు ఫిక్సు చేశారు. కొంతమంది కొన్నారు కొంత మంది కొనలేదు. కొన్నా అంతమందీ యూనిఫారాలు ఎప్పుడూ వేసుకో లేదు. డిసిప్లిన్ విషయంలో ఆడవాళ్ళు ఎప్పుడూ వెనకేగా – రాస్కెల్స్, ఉద్ధరిద్దామన్నా పైకిరారు అని విసుక్కున్నారేమో లోపల - చాకిరీ జీవు లని ఆడవాళ్ళపట్ల పరమజాలి. ఎంత మంచినగలు. దుస్తులేసుకున్నా ఆడ వాళ్ళు తమ అజ్ఞానాన్ని కప్పిపుచ్చుకోలేరట? నయం - అందుకే ఆడ వాళ్ళు భక్తిని ముసుగేసుకుని దేవుళ్ళని తెచ్చి కప్పుకున్నారన్నారు కాదు.

## ఇండస్ట్రీస్

బిజినెస్ చేయాలి బిజినెస్ చేయాలి అంటూండేవారు మా మావ గారు. మా ఇంట్లో శోషలిజం వచ్చాక ఇండస్ట్రీస్ పెట్టాలి ఇండస్ట్రీస్ పెట్టాలి అనే నినాదం ప్రారంభించారు అన్నారంటే అదిభీరీగా గాలికివది లేసి వూరుకునేరకం కాదు. మూడు నాలుగు వేలు అప్పుచేసి తివాసీలు నేసే మగ్గాలు తెప్పించి రత్న కంబళ్ళు నేయించారు. మాకు బ్లూ చీరలూ మగవాళ్ళకు మలేసియా. దుస్తులూ ఇంటినిండా రత్నకబళ్ళు- కామన్‌కిచన్ యూనిఫారాలు. గురుకులం. చిల్డ్రిన్స్ స్పోర్ట్సు. లేడీస్ క్లబ్ వ్యవహారాల వల్ల వచ్చిన నష్టం. అప్పులు తీర్చడానికి ఈ రత్నకంబళాలన్నీ మళ్ళీ కాళ్ళువచ్చి నడచిపోయాయి. ఇంట్లోంచి. మా అత్తయ్య నెల్లాళ్ళు

యింట్లో లేనప్పుడు-మాఇంట్లో అక్టోబర్ విప్లవం జనవరిలో వచ్చినప్పుడు మేమంతా సోషలిజంలో పడికొట్టుకుపోయాం. మా అత్తయ్య పెద్దదిక్కు వచ్చేదాకా మాకా ఇంట్లో సోషలిజమే.

ఈ రోజు మా యింట్లో ఒక్కరత్న కంబళం లేకపోయినా ఒకప్పుడు మా యింట్లో సోషలిజం వర్ధిల్లినరోజుల్లో మాఇల్లు ఒక డెవిల్స్ వర్క్‌షాప్ అయితే కావచ్చుగాక. మేం పట్టు తివాసీలమీద నడిచాం. నడిచిన రోజులున్నాయంటే నమ్మండి. నమ్మరూ! ఐ డోంట్ కేర్: